క్లుప్తంగా

ముగిసిన ఘన్ గోర్ వేడుకలు



డోర్నకల్: రాజస్థానీ సమీజ్ మహిళలు సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఘన్‌గోర్ వేడుకలు సోమవారం ముగిశాయి. తీజ్ పండుగ తరహాలో నిర్వహించే వేడుకల్లో గోధుమలను మొలకెత్తించి 16రోజుల తరువాత నిమజ్జనం చేశారు. భర్తలు క్షేమంగా ఉండాలని కోరుతూ చివరి రోజున ఉపవాస దీక్షలు ఆచరించి తమ ఆరాధ్య దైవమైన ఇసర్‌జీ, గోదాజీలకు పూజలు నిర్వహించారు.

కవులకు సన్మానం



మహబూబాబాద్ రూరల్: అంతరించిపోతున్న సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని వాసవి క్లబ్ కపుల్స్ అధ్యక్షుడు నాళ్ల వేణుగోపాల్, సెక్రటరీ జంగాల విజయ్, కోశాధికారి వనమాల సురేష్ అన్నారు. వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉగాది సంబరాల వేడుకలను ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ వేద పండితులు తాటిపాముల నరసింహమూర్తి, కవులు బాణాల వీరయ్య, రాణాప్రతాప్, నాగరాజు పాల్గొన్నారు.

ఉగాది పురస్కారం



తొర్రూరు: సామాజిక సేవకులు, తొర్రూరు వాసి వింజమూరి సుధాకర్ ఉగాది పురస్కారం అందుకున్నారు. గ్లోబల్ ఏంజెల్ జై చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఉగాది పురస్కారాలను ప్రదానం చేశారు. వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న ప్రముఖులకు 'సేవా స్రష్ట' పేరిట పురస్కారాలు అందించారు. ప్రముఖ సహస్రావధాని మాడ్గుల నాగఫణి శర్మ చేతుల మీదుగా సుధాకర్ పురస్కారాన్ని అందుకున్నారు. సుధాకర్ సమాచార కేంద్రం జిల్లా కన్వీనర్‌గా, బ్రాహ్మణ అఫిషియల్స్, ప్రొఫెషనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



చిన్నగూడూరు: గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి మండల కేంద్రానికి చెందిన జంపాల వెంకన్న కూతుర్లు వకుల, వాణి ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు రూ.25వేలు విరాళం అందజేయగా, జంపాల యాకూబ్, జంపాల నారాయణ ఇరువురు కలిసి రూ.10వేలు యాదవ సంఘం కమిటీ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కొమ్ము నర్సయ్య, కొమ్ము మల్లయ్య, బొల్లు లింగన్న, మురారి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యం

బయ్యారం: రాజకీయాలకతీతంగా కులస్థులందరూ ఐక్యతగా ఉంటే అభివృద్ధి సాధ్యమవుతుందని బంజారా సంఘం నాయకులు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన సంఘం సమావేశంలో ముఖ్య నాయకులు మాట్లాడారు. అనంతరం త్వరలో నిర్మించనున్న సేవాలాల్ మహారాజ్ గుడి, కమ్యూనిటీ ఆలయ నిర్మాణం నిమిత్తం కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీరాం, కిషన్, శంకర్, శ్రీకాంత్, రాము, సక్రు, నాగు, ప్రవీన్, శ్రీను, జగన్, రమేష్, మాన్య, మంగీలాల్, శోభన్, నాగరాజు పాల్గొన్నారు.

సరుకుల పంపిణీ



మహబూబాబాద్ రూరల్: రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలోని 24వ వార్డు పరిధిలో గల ముస్లిం సోదరులకు నిత్యావసర సరుకులను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో యాకయ్య, దిలీప్, నాగరాజు, ఇంద్రారెడ్డి, ఉప్పలయ్య పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొనాలి

మహబూబాబాద్ రూరల్: ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఏప్రిల్ 2వ తేదీన బీసీ రిజర్వేషన్ అమలు కోసం బీసీ సంఘాలు ధర్నా చేయనున్నాయని టీపీసీసీ ఓబీసీ రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్నయాదవ్ సోమవారం తెలిపారు. బీసీ సంఘాల ధర్నాకు తెలంగాణ రాష్ట్రం నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

రంజాన్ వేడుకలు

రంజాన్ పండుగను పురస్కరించుకొని సోమవారం ముస్లింలు ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పలువురు ముస్లింలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. - సాక్షి నెట్‌వర్క్

డోర్నకల్: ముస్లింల సామూహిక ప్రార్థనలు



గూడూరు: ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



మరిపెడ: ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్, ముస్లింలు



చిన్నగూడూరు: ముస్లిం సోదరులతో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్





నెల్లికుదురు: ప్రార్థనలో పాల్గొన్న ఎస్సై రమేశ్



నర్సింహులపేట: కొమ్ములవంచ మసీదులో..



కేసముద్రం: శుభాకాంక్షలు తెలుపుతున్న కమిషనర్ ప్రసన్న రాణి



కురవి: ఆలింగనం చేసుకుంటున్న చిన్నారులు



పెద్దవంగరలో..



మహబూబాబాద్ రూరల్: ఇమాంషావలి దర్గాలో..



దంతాలపల్లి: ముస్లింకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్సై పిల్లల రాజు



తొర్రూరులో సామూహిక ప్రార్థనలో పాల్గొన్న ముస్లింలు



బయ్యారం: ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



కురవిలో ముస్లింల ప్రార్థనలు..



గార్ల: ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

● ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

నర్సింహులపేట: కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జై బాపు జై భీమ్ జై సంవిధన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం చేస్తున్న రైతు, మహిళా, అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించడానికి గ్రామాల్లో 10రోజులకు పైగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అఖండ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలన్నారు.

ఎమ్మెల్యే ఆగ్రహం..

కార్యకర్తల సమావేశంలో పెద్దనాగారానికి చెందిన ఓ కార్యకర్త ఎమ్మెల్యే ప్రసంగిస్తుండగా మధ్యలో మాట్లాడుతుండడంతో మధ్యలో ఎందుకు మాట్లాడుతున్నావని కార్యకర్తపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేయడంతో నిరుత్సాహంతో సదరు కార్యకర్త సమావేశం నుంచి వెళ్లిపోవడం చర్చనీయాంశంగా మారింది. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జినుకుల రమేష్, పోన్నం శ్రీకాంత్, దాసరోజు రాజశేకర్, కడుదుల రామకృష్ణ, చిర్ర సతీష్‌గౌడ్, రేఖ అనిల్, అలువాల శ్రీనువాస్, సామిరెడ్డి, సురేష్, ఎరనాగి రమేష్, దస్రూనాయక్, అయిలయ్య పాల్గొన్నారు.



నర్సింహులపేట: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

పద్మశాలీల సంక్షేమానికి కృషి

మరిపెడ రూరల్: పద్మశాలీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన జిల్లా పద్మశాలీ సంఘం బాధ్యులు మరిపెడ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు చిలకమారి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడు అనుమాండ్ల వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి సామల నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కారంపూడి ఉపేందర్, జిల్లా కోశాధికారి బొమ్మ వెంకన్న, కృష్ణమూర్తి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

నెహ్రూసెంటర్: ఈనెల 5వ తేదీన నారాయణపేట జిల్లాలో జరగనున్న తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 2వ మహాసభలను జయప్రదం చేయాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు. మహాసభల పోస్టర్లను జిల్లా కేంద్రంలో సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పని చేస్తున్న 60వేల మంది జీపీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ పోరాటాలు చేస్తుందని, రాష్ట్ర మహాసభలలో కార్మికుల సమస్యలు, పోరాటాలపై చర్చించుకుని భవిష్యత్ కార్యచరణను రూపొందిస్తామని వెల్లడించారు. మహాసభలకు జీపీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బిల్లకంటి సూర్యం, పాడియా బీకు, బ్రహ్మచారి, రవికుమార్, రాజేష్ పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

అంతర్జాతీయ సదస్సుకు ఎంపిక

కురవి: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల్లో ఇంగ్లిష్ గ్రామర్ నేర్చుకోవడంలో వెనుకబాటుతనాన్ని పోగొట్టడం ఎలా అనే అంశంపై కురవికి చెందిన భూముల రాజేశ్ అనే ఉపాధ్యాయుడు యాక్షన్ రీసర్చ్ పేపర్ అంతర్జాయ ఇంగ్లిష్ సదస్సుకు ఎంపికయ్యాడు. కురవికి చెందిన భూముల రాజేష్ ప్రస్తుతం వరంగల్‌లోని దేశాయ్‌పేట ప్రభుత్వ హైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రతీ ఏటా ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ ఇంగ్లిష్ టీచర్స్ యాస్ ఫారిన్ లాంగ్వేజ్(ఐఏఈటీఎఫ్ఎల్) సదస్సు నిర్వహిస్తారు. అందులో భాగంగా గత ఆదివారం(30న) నిర్వహించిన అంతర్జాతీయ ఇంగ్లిష్ సదస్సు ఆన్‌లైన్‌లో జరిగింది. ఈ సదస్సులో భూముల రాజేశ్ పరిశోధన పత్రం సమర్పించగా ఎంపికైనట్లు తెలిపారు. పలువురు రాజేశ్‌ను అభినందించారు.



భూముల రాజేశ్

భగ్గుమన్న వర్గ విభేదాలు

దంతాలపల్లి: మండలంలో కాంగ్రెస్ కార్యకర్తల మధ్య వర్గభేదాలు భగ్గుమన్నాయి. సోమవారం మండలకేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాలులో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ ముందు విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టుకున్నారు. మొదటి నుంచి కష్టపడి పార్టీ గెలుపునకు పనిచేసిన సీనియర్ నాయకులను కార్యకర్తలను పట్టించుకోకుండా మండల అధ్యక్షుడు తన ఇష్టం ఉన్నట్లు వ్యవహరిస్తున్నాడని, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని విషయాలు పరిశీలిస్తానని, కార్యకర్తలను అన్ని విధాలుగా ఆదుకుంటానని, ఇరువర్గాలతో ఎమ్మెల్యే మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని సర్దిచెప్పారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

డోర్నకల్: పురుగుమందు తాగి చికిత్స పొందుతున్న వ్యక్తి పరిస్థితి విషమించడంతో ఆదివారం రాత్రి మృతి చెందాడు. డోర్నకల్ ఎస్సై నాగేశ్వర్‌రావు సోమవారం తెలిపిన వివరాల ప్రకారం.. జోగ్యాతండాకు చెందిన చాందావత్ రమేశ్(35) మద్యానికి బానిసై ఈనెల 29న రావిగూడెం శివారు మాన్‌సింగ్‌నాయక్ గుడి వద్ద పురుగుమందు తాగి అపస్మారకస్థితికి వెళ్లడంతో కుటుంబ సభ్యులు ఖమ్మంలోని ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రమేశ్ పరిస్థితి విషమించడంతో ఆదివారం రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉండగా మృతుడి తండ్రి సోమ్లా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

గార్ల: బైక్ నుంచి కిందపడిన ఓ వ్యక్తికి తీవ్రగాయలైన సంఘటన సోమవారం గార్ల సమీపంలో చోటు చేసుకుంది. వివరాలిలావున్నాయి. గార్ల మండలం అంజనాపురం గ్రామానికి చెందిన గంగావత్ భాస్కర్ పనిమీద మోటార్‌సైకిల్‌పై గార్లకు వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో కోతులు అడ్డు రావడంతో బైక్ పైనుంచి కిందపడిపోయాడు. తీవ్రగాయాలైన క్షతగాత్రుడిని 108 వాహనంలో గార్ల సీహెచ్‌సీ ఆస్పత్రికి తరలించారు.

అమరుల ఆశయం కోసం కృషి చేయాలి

కేసముద్రం: అమరుల ఆశయ సాధన కోసం కృషి చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం ఇనుగుర్తి మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన ఆవుల వెంకన్న సంతాప సభ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు గునిగంటి రాజన్న, మార్తనేని పాపారావు, గొడిశాల వెంకన్న, బొబ్బాల యాకూబ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆదివాసీలపై దాడులు నిలిపివేయాలి

తొర్రూరు రూరల్: ఛత్తీస్‌గఢ్‌లో ఆదివాసీలపై దాడులు నిలిపివేయాలని న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న తెలిపారు. ఆదివాసీలపై దాడులు నిలిపివేయాలని కోరుతూ ఈనెల 8న హైదరాబాద్‌లో జరిగే సదస్సు పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు డొనుక ఎల్లయ్య, సోమయ్య, నాగమ్మ, సోమక్క, దర్గయ్య, ఏసోబు, లక్ష్మీనారాయణ, ఉప్పలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటును మానుకోవాలి

కొత్తగూడ: ప్రభుత్వం నూతనంగా నిర్మించే ఆదివాసీ మ్యూజియంలో సేవాలాల్ విగ్రహ ఏర్పాటును మానుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా నాయకుడు సిద్దబోయిన భాస్కర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు పెండకట్ల సమ్మయ్య, నాగేశ్వర్‌రావు, లక్ష్మినర్సు, సారంగపాణి, రామస్వామి, సికిందర్ పాల్గొన్నారు.

పాయసం పంపిణీ

డోర్నకల్: స్థానిక గాంధీ సెంటర్‌లో రంజాన్ పండుగను పురస్కరించుకుని బీజేపీ మైనారిటీ మోర్చా ఆధ్వర్యంలో సేమియా పాయసాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రెహమాన్, పట్టణ అధ్యక్షుడు గఫూర్, బీజేపీ పట్టణ, మండల అధ్యక్షుడు దేవానాయక్, గణేష్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

'ఆపరేషన్ కగార్'ను వెంటనే నిలిపివేయాలి

నెహ్రూసెంటర్: ప్రకృతి సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పనంగా కట్టబెట్టే ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఈనెల 8వ తేదీన కగార్‌కు వ్యతిరేకంగా ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నా పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఆదివాసులపై జరుగుతున్న హింస, దౌర్జన్యాలను, ఎన్‌కౌంటర్ పేరుతో జరుగుతున్న హత్యలను ప్రజానీకం తీవ్రంగా ఖండించాలన్నారు. ఆదివాసీలను అటవీ ప్రాంతాల నుంచి వెళ్లగొట్టి సహజ వనరులను దోచుకునేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ప్రశ్నించే వ్యక్తులను బయభ్రాంతులకు గురి చేస్తూ వారిపై నిర్బంధాన్ని పెంచి తప్పుడు కేసులను బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాకు ప్రజలు, మేధావులు, జర్నలిస్టులు, కవులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హలావత్ లింగన్న, దేవేందర్, పాపయ్య, బట్టు చైతన్య, కోటేష్, లక్ష్మయ్య పాల్గొన్నారు.



నెహ్రూసెంటర్: వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

గార్ల: ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని కోరుతూ ఏప్రిల్ 8న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద జరిగే ప్రజాధర్నాను జయప్రదం చేయాలని న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు గౌని భద్రయ్య పిలుపునిచ్చారు. ఈమేరకు సోమవారం ప్రజాధర్నా వాల్‌పోస్టర్లను మద్దివంచ గ్రామంలో ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు గౌని మల్లేశం, కుసిని బాబూరావు, శ్రీనివాస్, కృష్ణయ్య, రాములు, పుల్లయ్య పాల్గొన్నారు.

భూముల వేలం మానుకోవాలి

● టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేశ్

మహబూబాబాద్ అర్బన్: సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం వేయడాన్ని మానుకోవాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాలాష్టి రమేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన సుమారు 400ఎకరాల ప్రభుత్వ భూములను వేలం వేయడాన్ని మానుకోవాలన్నారు. రాబోయే కాలంలో ప్రభుత్వ విద్యారంగంలో కొత్త కోర్సుల ప్రవేశపెట్టడానికి ఇబ్బంది ఏర్పడే పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్, సీనియర్ నాయకులు విష్ణువర్ధన్, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు భిక్షపతి, లింగారెడ్డి, యాకయ్య, ప్రభాకర్, విద్యాసాగర్, నాయకులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ అర్బన్: సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్

బయ్యారం: రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం వేయడాన్ని వెంటనే నిలిపివేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి రాకేశ్ డిమాండ్ చేశారు. సోమవారం బయ్యారంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యూనివర్సిటీ భూముల వేలంను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న విద్యార్థులపై ప్రభుత్వం అప్రజాస్వామికంగా వ్యవహరించడం తగదన్నారు.

బిల్లు ఉపసంహరించుకోవాలి

గూడూరు: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని మసీదు కమిటీ పెద్దలు సలీం, ఖదీర్ అన్నారు. మండల కేంద్రంలోని ఈద్గా వద్ద సోమవారం రంజాన్ వేడుకల అనంతరం వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుపై నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ముస్లింలను ఇబ్బంది పెట్టే కుట్రలు చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో మత పెద్దలు ఖాసీం, యాకూబ్, ఖలీల్, ఇబ్రహిం, హుస్సేన్, రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన

కురవి: రంజాన్ పర్వదినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లింలు నల్లబ్యాడ్జీలు ధరించి సోమవారం నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ భూములను రద్దు చేసేందుకు పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రార్థనలో పాల్గొన్నారు.